
# కాకతాళీయం



‘‘దుష్యంత మహారాజు ఆ వనంలో పురివిప్పిన నెమలిలా నాట్యం చేస్తున్న శకుంతలని చూడటం సంభవించింది.’’

ఎనిమిదేళ్ల వెంకటపతి కొడుకు గట్టిగా చదువుతున్న తెలుగు పాఠం వినబడుతూంది, కుర్చీలో కూర్చుని పేపర్ చూస్తున్న వెంకటపతికి. భార్య ఎప్పుడు భోజనానికి పిలుస్తుందా అని ఎదురు చూస్తున్నాడు. ఆలస్యంగా ఆఫీసుకు వెళితే ఊరుకోడు ఆఫీసర్. చండశాసనుడు, కొత్తగా బదిలీ అయి వచ్చిన ఆఫీసర్.

‘‘ఈ కలయిక వల్లనే వాళ్లిద్ద వివాహం, భరతుడు జన్మించడం జ గింది. ఈ ఇద్దరి కలయిక కేవల కాకతాళీయమేగదా. . . కేవలం. . కేవలం కాకతాళీయమేగదా. . . గదా?

చదవడం ఆపేశాడు వెంకటప కొడుకు. కొంచెంసేపు తను చదివి వాక్యాన్నే మళ్లీ చదువుకున్నాడు, మనస లోనే. అర్థం కాలేదు.

"నాన్నా! కాకతాళీయమంటే ఏమిటి?" అడిగాడు వెంకటపతి కొడుకు, పేపరు చదువుకొంటున్న తండ్రిని.

"కాకతాళీయం. అంటే కో—ఇన్సిడెన్స్." కొడుకు మొహం లోకి చూశాడు. మొహం చూస్తూంటేనే అర్థమయిపోయింది, దాని అర్థం తెలియలేదని.

"అంటే ఆక్సిడెంటల్."

ఇంకా అర్థం కానట్టుగానే ముఖం పెట్టాడు కొడుకు.

"అంటే తలవని తలంపుగా జరిగేది."

"అర్థం కాలేదు. కాకతాళీయమంటే ఏమిటి, నాన్నా?" అడిగాడు కొడుకు మళ్ళీ, వెంకటపతిని.

"నీకు అర్థం కాదు. ఎవరు చెప్పారు ఆ మాట?" అడిగాడు, ఆఫీసుకు టైమ్ అయిపోతూందనే విసుగుతో.

"మా తెలుగు మాస్టారు."

"నీ కర్థం అయేలా చెప్పలేను. దాన్ని ఎలా తెలుగులో విడమరిచి చెప్పాలో నాకు తెలియదు" అన్నాడు.

"భోజనానికి రండి. వడ్డించాను." లోపలినుండే గట్టిగా కేక వేసింది శ్రీమతి.

తండ్రీ కొడుకు లిద్దరూ పేపరు, తెలుగు పుస్తకం మూసి వంటింట్లోకి వెళ్ళారు.

"నాన్నా, గాంధర్వ వివాహం అంటే ఏమిటి, నాన్నా?" అడిగాడు తనయుడు, అన్నం కలుపుకుంటూ.

"బాబిగాడు గుర్తు చేశాడు. సెలవు సంగతి ఏమయింది?" అడిగింది శ్రీమతి, భర్తకి నెయ్యి వేస్తూ.

"మీ చెల్లెలు పెళ్ళికా?"

"అవును. నాన్న వారం రోజులు ముందుగా రమ్మనమని మరీ చెప్పి వెళ్ళారు గదా? ఇంత దూరం వచ్చి పిలిచినందు కయినా వెళ్ళకపోతే ఎలా?"

"అవును. వెళ్ళాలి" అన్నాడు ఆలోచనగా, వెంకటపతి.

"మరి సెలవు పెట్టారా?"

"వెధవది—కొత్తాఫీసరు తగలడ్డాడు. సెలవు అన్ని రోజులు దొరకటం కష్టం. అదే ఆలోచిస్తున్నాను" అన్నాడు వెంకటపతి, కూర కలుపుకుంటూ.

"సెలవు దొరికినా, దొరకకపోయినా సరే, తప్పకుండా వెళ్ళాల్సిందే. ఉన్నదే ఒక్క చెల్లెలు. మా ఇంట్లో జరిగే ఆఖరి శుభకార్యంకూడా ఇదే. ఇంత పెద్దది. వెళితే మీకు ఎలాగూ బట్టలు పెడతారు. మనందరి బట్టలు లెక్క చూస్తే రైలు ఛార్జీలుకూడా గిట్టుతాయి."

**నల్లేరు మీద బండిలా బ్రతుకు సాగిపోవాలనుకోడం స్వార్థం కాదు. కాని, అలా జరుగుతుందనుకొనే అంచనా మాత్రం పనికిరాదు. ప్రతి వ్యక్తికీ కొన్ని అనుభవాలు ఉంటాయి. అనుకోకుండా జరిగే పనులు కాకతాళీయంగా వ్యక్తిని పరీక్షకు నిలబెడుతూంటాయి. దాచాలనుకొన్న విషయం కాకతాళీయంగా బయట పడిపోవడం సహజం. అటువంటి కాకతాళీయాలలో చిక్కుకొనే వ్యక్తి మనసు పడే బాధ భరించరానిదే మరి.**

"డబ్బు కాదు. ఎప్పుడూ వెధవ డబ్బు గోలే నీది. సెలవు దొరకాలి గదా?" అన్నాడు వెంకటపతి.

"ఎలాగోలా సంపాదించండి."

"అమ్మా! ముందరే చెపితే నేనూ సెలవు పెడతాను స్కూల్‌కి. ఎప్పుడు వెళతాం పెళ్ళికి?" అడిగాడు కొడుకు ఉత్సాహంగా, తల్లివంక చూస్తూ.

"పరేలేవోయ్. కంచం మధ్యలో అన్నం కలుపుకోవాలని ఎన్నిసార్లు చెప్పాను" అన్నాడు వెంకటపతి.

కొడుకుని స్కూల్ గేటు దగ్గిర వదిలి, ఆఫీసుకు వెళ్ళాడు వెంకటపతి. రిజిస్టర్‌లో సంతకం పెట్టి, తన సీటులో కూర్చున్నాడు.

మూడు రోజులుగా ఆలోచిస్తున్నాడు వెంకటపతి, సెలవు ఏ విధంగా సంపాదించాలా అని. కొత్త సి. టి. ఒ. సెలవు ఇచ్చేటట్టుగా లేడు చూస్తూంటే. చాలా పని పెండింగ్‌లో ఉంది. నెల క్రితమే వారం రోజులు జ్వరం వచ్చి సెలవు పెట్టాడు తను. మళ్ళీ ఇంత త్వరగా సెలవు ఇస్తాడా?

టేబిల్‌మీద ఎదురుగా ఉన్న ఫైళ్ళని, ఎడంచేతి వైపు మూల ఎర్రరంగు తాడుతో ముడివేసి ఉన్న బ్రౌన్‌కలర్ కాగితాలదొంతర్లని, చెక్కతో చేసిన ట్రే నిండా ఉన్న కాగితాలని చూస్తూంటే విసుగు పుడుతూంది జీవితం అంటేనే. జీవితాంతం ఇక తను ఏటిమొత్తం నోట్సు పుటప్ చేసుకుంటూ, సెలవు దొరక్క అవస్థపడుతూ, ఆఫీసర్‌కు భయపడుతూ గడపాలి. ఎల్. డి. సి. గానే. ప్చ్!

ఇంక పెళ్ళి సరిగా ఎనిమిది రోజులుంది. తన తోడళ్ళుళ్ళంతా వచ్చేస్తారు ముందరే, కుటుంబాలతో. తను వెళ్ళక పోతే బాగుండదు. మామగారు బాగా నొచ్చుకుంటారు.

ఇంక ఆ చిట్కా ప్రయోగించాలి. లేకపోతే లాభం లేదు. సెలవు ఇవ్వడు సి. టి. ఒ. ఎప్పుడో తను పుట్టకుండానే చచ్చిపోయిన పెద్దమ్మను మళ్ళీ చంపాలి ఇప్పుడు. తన బుర్ర చురుకుగా పనిచేసినందుకు మనసులోనే సంతోషపడ్డాడు.

డిస్పాచ్ క్లర్క్ దగ్గర టెలిగ్రామ్ ఫారమ్ తీసుకుని, తెనాలిలోని తన స్నేహితుడికి టెలిగ్రామ్ ఇచ్చాడు—తన పెద్దమ్మ సీరియస్‌గా ఉన్నట్లు, వెంటనే బయలుదేరి రమ్మని టెలిగ్రామ్ ఇవ్వవలసిందిగా.

ఫ్యూన్ టెలిగ్రామ్ ఇచ్చి, రసీదు తీసుకువచ్చి ఇచ్చాడు వెంకటపతికి. చిన్నగా నిట్టూర్చాడు. కొత్త సి. టి. ఒ. సెలవు ఇవ్వాలంటే, తన జేబులోంచి డబ్బు తీసి ఇవ్వాల్సి వచ్చినట్టుగా బాధపడతాడు. చాలామంది ఆఫీసర్లంతా ఇంతే!

మర్నాడు సాయంత్రం మూడు గంటలకి వచ్చింది ఎక్స్‌ప్రెస్ టెలిగ్రామ్, ఆఫీస్ అడ్రసుకి. ముందరే సిద్ధంగా వ్రాసి ఉంచుకున్న లీవ్ లెటర్‌కి ఆ టెలిగ్రామ్ జత పరిచి, ఆఫీసర్ గదిలోకి వెళ్ళాడు.

లీవ్ లెటర్ చదివి, "ఇదివరకే ఒకసారి మీ పెద్దమ్మ చచ్చిపోయిందను కుంటాను" అన్నాడు.

"లేదు."

గుటకలు వేశాడు వెంకటపతి. అప్పుడు గుర్తుకువచ్చింది, ఈయన వచ్చిన రెండు మూడు రోజుల తరవాత నాలుగు రోజులు పెద్దమ్మ చచ్చిపోయిందని సెలవు పెట్టిన సంగతి.

"జస్ట్ ఎ మినిట్."

ఫ్యూన్‌ని పిలిచి, లీవ్ లెటర్స్ ఫైల్ తెప్పించాడు సి. టి. ఒ. ఫైలంతా వెతికి

## మల్లాది వెంకట కృష్ణమూర్తి

ఇదివరకు వెంకటపతి వ్రాసిన లీవ్ లెట తీసి పైకి బిగ్గరగా చదివాడు.

"చచ్చిపోయిన మా గ్రాండ్ మద మళ్ళీ ఎలా బ్రతికింది?" అడిగా నవ్వుతూ.

"ఇంగ్లీషులో 'గ్రాండ్ మదర్' ఒకే ఒక్క మాట ఉంది. అది అమ్మమ్మ నానమ్మకి వాడతారు. అమ్మమ్మ, నాన అనే రెండు మాటలు లేవు ఇంగ్లీషు ఇదివరకు చచ్చిపోయింది మా నాన ఇప్పుడు ప్రాణంమీదికి వచ్చింది అమ్మమ్మకి."

తెలివిగా సద్దుకున్నాడు వెంకట ఫైల్ మూసి, దూరంగా తో ఫైలుని. చిన్నగా నిట్టూర్చి అడిగ వెంకటపతిని:

"సెలవు పెట్టి వెళ్ళటం తప్పద

"వెరీ అర్జెంట్, సార్. చచ్చిపోతే తిరిగి రాలేదు మా అమ్మమ్మ. క్షణాల్లోనయినా దగ్గర ఉంటా అన్నాడు కంఠంలో వీలయినంత బాధ ధ్వనించేలాగా.

"మా వర్క్ చాలా పెండింగ్‌లో. మన ఆఫీసులో తక్కువన్న సంగతి మీకు తెలును అయిదు రోజులు ఇస్తున్నాను వీలయితే ఈ లోపలే తిరిగి వచ్చేయం

వెంకటపతి ఇచ్చిన లీవ్ లెటర్ ఎర్రసిరా కలంతో ఏవో వ్రాసి, పడేశాడు కాగితం.

"థాంక్యూ, సర్" అన్నాడు వెంక వినయంగా.

"ఆ మెడికల్ షాప్ ఫైలు ఏదో దగ్గిర ఉందిగా? ఈవేళ పూర్తిచేసి వెళ్ళండి" అన్నాడు ఆ

"అలాగే."

బయటపడ్డాడు వెంకటపతి, పీల్చుకుని ఆనందంగా. రాత్రి ఎ అయింది దాదాపుగా, ఆఫీసర్ ఫైలు పని పూర్తిచేసేటప్పటికి.

ఆఫీసునుంచి సరాసరి రైల్వే స్టే వెళ్ళి మర్నాడు విజయవాడకి రిజర్వ్ చేశాడు. తనతోకూడా తెచ్చు గవర్నమెంట్ ఆఫీసుల్లో ఉపయో బ్రౌన్ కలర్ కవర్‌తో టిక్కె భద్రంగా పెట్టి, కవరు జేబులో కున్నాడు.

ఇంటివైపు దారి తీశాడు వెం ఈల వేస్తూ. మర్నాడు మధ రైలు. చెల్లెలికి, పెళ్ళికి ఏం ప్రజం తీసుకువెళ్ళాలా అని ఇద్దరూ ఆలోచించారు. కాని, మొగుడూ లిద్దరికీ ఏం కొనాలో తట్టలేదు. వెళ్ళాక అక్కడే ఏదయినా స్త్రీ కొనవచ్చునే తీర్మానానికి వచ్చారు.

కిటికీ పక్కనే సీట్లు. వెంకటపతి, అతని శ్రీమతి, కొడుకు కూర్చున్నారు, మర్నాడు మధ్యాహ్నం రైలులో.

"నాన్నా, పాల్కోవా." అడిగాడు కొడుకు.

"ఛీ. అవి తింటే జబ్బు చేస్తాయి. ఇంటికి వెళ్లాక బోల్డన్ని పిండివంటలు తినవచ్చు" అన్నాడు వెంకటపతి.

"అలాగే" అన్నాడు కొడుకు, వెళ్లిపోతున్న పాల్కోవా అమ్మే కుర్రాడి వంక చూస్తూ.

"మీ అబ్బాయా? బుద్ధిమంతుడు లాగా ఉన్నాడు" అన్నాడు ఎదురుగా కూర్చొనున్న అతను, నవ్వుతూ వెంకటపతి వంక చూసి.

"అవును."

వెంకటపతి పరీక్షగా చూశాడు ఆయనవంక. అరవై ఏళ్లుంటాయి దాదాపుగా. బుర్రమీసాలు. వెడల్పాటి మొహం. ఖద్దరు లాల్చీ, పైజామా, ఖద్దరు టోపీ. నుదుట పావలాకాసంత కుంకంబొట్టు.

"న న్నెక్కడయినా చూశారా?" అడిగాడు ఆయన, తన వంకే చూస్తున్న వెంకటపతిని.

"లేదు. ఊరికే చూస్తున్నాను." సిగ్గుపడ్డాడు.

మీసాలు దువ్వుకున్నాడు ఆయన హుందాగా.

"ఎందాకా?" అడిగాడు.

"విజయవాడ."

"ఎక్కడికి విజయవాడలో?"

"విజయవాడ కాదు. అక్కడినుంచి తెనాలి."

"పనిమీద వెళుతున్నారా?"

"అవును. మా చెల్లెలు పెళ్లికి." చెప్పింది వెంకటపతి శ్రీమతి.

"ఏం చేస్తున్నాడు పెళ్లికొడుకు?"

"ట్రివాన్‌కూర్‌లో పని చేస్తున్నాడు, ఏదో కంపెనీలో. అయిదు వందలదాకా వస్తుంది జీతం."

"ఎంత ఇస్తున్నారు కట్నం?" అడిగాడు కొంచెం ముందుకి వంగి.

"ఆరువేలు. లాంఛనాలు కాకుండా."

"చవకే." పెదవి విరిచాడు.

వెంకటపతి మనస్సులోనే విసుక్కున్నాడు ఆ ముసలాయన ప్రశ్నల ధోరణికి. పెద్దవాళ్లెప్పుడూ ఇంతే. మొదటి ప్రశ్నకి సమాధానం ఇవ్వకూడదు. ఇస్తే ఒకదానివెంట మరొకటిగా వస్తాయి చాలా.

"అమ్మాయి ఏం చదివింది?" అడిగాడు కాస్సేపాగి.

"ఎస్. ఎస్. ఎల్. సి. పాసయింది. కాలేజీ చదువులు లేవు మా ఇంట్లో ఏ ఆడపిల్లకీ. వైపు, కుట్లు, సంగీతం వచ్చు" అన్నది కొంచెం గర్వంగా.

"లక్షణంగా ఉంది."

మెచ్చుకున్నాడు ఆయన.


రైలు అప్పుడే రెండు స్టేషన్‌లు దాటింది. వెంకటపతి కొడుకు రైలు కిటికీలోంచి బయటికి చూస్తున్నాడు, కలుసుకుని విడిపోతున్న టెలిగ్రాఫ్ తీగల వంక.

"ప్రజంటేషన్ ఏం ఇస్తే బాగుంటుంది మా చెల్లెలికి? మీరు చాలా పెళ్లిళ్లు చూసి ఉంటారు. అనుభవం కలవారు. మాకు ఏం కొనాలో తెలియ లేదు."

అడిగింది వెంకటపతి భార్య ఆ ముసలాయనని. గొంతు సద్దుకున్నాడు ముసలాయన.

"స్టెయిన్‌లెస్ స్టీల్ సామాను కొని ఇస్తే ఉపయోగపడుతుంది చాలా కాలం. ఖరీదయిన పెన్ను, కాఫీ సెట్లు లాంటివి ఇవ్వకండి. వాటి వాడకం మన ఇళ్లలో తక్కువ. ఒక తులం బంగారు ఉంగరం చేయించి ఇచ్చినా ఫర్వాలేదు. అది అమ్ముకుంటే, కష్ట కాలంలో డబ్బయినా వస్తుంది. మిగతా ఏమి అమ్మినా, వాటి విలువలో సగం కంటె రాదు, బంగారం లాగా కాకుండా."

చిన్నగా నవ్వుకున్నాడు వెంకటపతి ముసలాయన దూరదృష్టికి. దృషి




## ధవళగిరి అధిరోహణం

హిమాలయంలోని ధవళగిరిని తొలిసారిగా ఒక స్విస్ బృందం 1960 మేలో అధిరోహించినది. 26,966 అడుగుల ఎత్తున్న ఈ శిఖరాన్ని ఎక్కాలని అంతకు మునుపు ఏడు ప్రయత్నాలు జరిగి విఫలమైనవి.

మాక్స్ ఈసిలిన్ నాయకత్వంతో ఈ బృందం 17,060 అడుగుల ఎత్తున ఉన్న దాంబుష్ పాస్‌దాకా విమానంలో వెళ్లారు. 18,700 అడుగుల ఎత్తున ఉన్న మజిలీదాకా సరఫరాలను విమానం చేరవేసింది. బృంద సభ్యులంతా కాలినడకను బయలుదేరారు.

పదముగ్గురు రెండు నెలలు మంచులో, మంచు తుఫానులో నానా బాధా పడ్డారు. విమానం పగిలిపోయింది. ఆక్సిజన్ గొట్టాలు పాడయినవి. నీమా టెన్సింగ్ అనే షెర్పా 40 అడుగుల క్రిందికి పడిపోవడం జరిగింది.

కానీ తుదకు ఆరుగురు — పీటర్ డీనర్, కర్ట్ డింబర్గర్, అల్బిన్ షెల్‌బర్ట్, ఎర్నెస్ట్ ఫరర్, నీమా దోర్జీ, నవాంగ్ డోర్జీ అనేవారు మే 13 వ శిఖరంపై ఎక్కి నిలుచున్నారు.

ఆయన చేతివేళ్ల వైపు మరల్చాడు. మూడు వేళ్లకు మూడు ఉంగరాలు!

"మీరు ఎక్కడ పని చేస్తున్నారు?" అడిగాడు ఆయన.

"కమ్మర్షియల్ టాక్స్ ఆఫీస్‌లో."

"గాంధీ భవన్ దగ్గరా?"

"కాదు."

"మరి ఎక్కడ?"

చెప్పాడు ఎక్కడో. ఆయన మాట్లాడ లేదు.

"మీరు పనిమీద వెళుతున్నారా విజయవాడకి?" అడిగాడు.

"అవును. అక్కడే దగ్గర ఓ పల్లెటూరులో పొలాలు అమ్మకంలోకి వచ్చాయి. చూద్దామని వెళుతున్నాను."

"ఏం చేస్తారు మీరు?"

"వ్యాపారం."

"పొలాల వ్యాపారమా?"

"కాదు" అని చిన్నగా నవ్వి అన్నాడు: "బట్టలు."

"పేపరు చదువుతారా?" అడిగాడు వెంకటపతి ఆయన్ని.

పేపరు ఇస్తే కాస్సేపు ప్రశ్నలు ఆపుతాడు.

"ఈ వేళ్టిదా? పొద్దున్నే చదివేశాను."

"మళ్లీ చదవండి. మూడో పేజీలో చంద్రమండలం గురించి రాశారు కొత్త విషయాలు."

"చదువుతాను."

పేపరు అందించాడు వెంకటపతి, ప్రబతుకుజీవుడా అనుకుని. కాస్సేపు నిశ్శబ్దంగా కూర్చోవచ్చు.

"అరవై ఏళ్లు నిండినా నాకు చత్వారం లేదు ఇంకా" అన్నాడు ఆయన, పేపరు చూస్తూ.

వెంకటపతి తన కళ్లజోడు సర్దుకుని అన్నాడు:

"నాది చత్వారంజోడు కాదు. నాకూ చత్వారం లేదు. అయినా, మీ రోజుల్లో తిండి వేరు."

పేపరు మూసి పక్కన పెట్టాడు ఆయన.

"అవును. మా రోజుల్లో తిండి వేరు. మీ లాగానా? ఒకసారి నేను నా బావమరిదితో పోటీపడి ముప్పై రెండు గారెలు తిన్నాను, అరచేయి అంతవి. నెయ్యి ఎంత కమ్మగా ఉండేది! డాల్డా ఎరుగుదుమా? ఏ రోజుకా రోజు కాచేది మా ఆవిడ నెయ్యి. శేరు బియ్యం ముగ్గురికి వచ్చేది. ఆ రోజులే వేరు."

ఎరక్కపోయి పాత రోజుల సంగతి కదిపామురా అనుకున్నాడు వెంకటపతి. ముసలివాళ్ల దగ్గర పాత రోజుల టాపిక్



సంధ్యా భాస్కరుడు ఫోటో—ఎస్. లక్ష్మి (కలకత్తా-29)

తెస్తే అనర్గళంగా మాట్లాడగలరు ఎంతసేపయినా.

"మూడో పేజీలో చంద్రమండలం గురించి చాలా రాశారు. చదవండి" అన్నాడు వెంకటపతి.

"అసలు అమెరికావాళ్లు, రష్యావాళ్లు వెళ్లింది చంద్రమండలం లోకి కాదు. చంద్రుడంటే ఎవరు? శివుని నెత్తిమీద ఉన్నవాడు. చంద్రుడిమీద కాలు పెట్టడం అంటే, శివుడి నెత్తిమీద కాలు పెట్టడమే. మానవమాత్రుడికి అది సాధ్యమేనా . . . ?"

మొహం ఇబ్బందిగా పెట్టాడు వెంకటపతి. అది గమనించకుండానే చెప్పుకుపోతున్నాడు ఆ ముసలాయన.

వెంకటపతి వెంటనే లేచి గుమ్మం వైపు నడిచాడు. తన శ్రీమతి శ్రద్ధగా వింటూంది ఆయన చెప్పే సంగతులు.

* * *

విజయవాడ స్టేషన్‌లో ఆగింది రైలుబండి, రాత్రి పది గంటల ప్రాంతంలో. సామానూ అదీ క్రిందికి దింపించాడు వెంకటపతి.

"ఏరోయ్! మొత్తానికి వచ్చావే! పనుండి విజయవాడ వచ్చాను. నువ్వు ఈ బండిలో వస్తావేమో చూద్దామని ఆగాను, తెనాలి వెంటనే తిరిగి వెళ్లిపోకుండా."

వెంకటపతి స్నేహితుడు పలకరించాడు, సామాను చూస్తూ.

"నువ్వా టెలిగ్రామ్ ఇవ్వకపోతే సెలవు ఛస్తే దొరికేది కాదు" అన్నాడు వెంకటపతి.

"మీ అమ్మమ్మ నిజంగా ఎప్పుడు చచ్చిపోయింది?" అడిగాడు వెంకటపతి స్నేహితుడు నవ్వుతూ.

"నేను పుట్టకముందే."

"ఆయన ఇంకా నిలుచునే ఉన్నారు?" అన్నది వెంకటపతి భార్య.

"అరె, ఇంకా మీరు నిలుచునే ఉన్నారే" అన్నాడు వెంకటపతి ఆ ముసలాయన వంక తిరిగి.

"మీతో చెప్పి పోదామని. ఉంటాను."

వెళ్లిపోయాడు, తన సామాను తీసుకు వెళుతున్న పోర్టర్ వెనక.

"హోటల్‌లో భోజనం చేసి, టాక్సీలో వెళ్లిపోదాం తెనాలి" అన్నాడు వెంకటపతి.

టాక్సీలో వెళుతూండగా అడిగాడు వెంకటపతి, స్నేహితుణ్ణి:

"రేపు ఆఫీసుమంచి వచ్చేటప్పుడు ఓ తెల్ల కవరు తెచ్చి పెట్టు, మంచిది."

మొదటి నాలుగు రోజులు ఇంటల్లుడనే బింకం లేకుండా వెంకటపతికూడా అందరితో సమానంగా పెళ్లి పనులు చేశాడు. అయిదు రోజులు మాత్రమే సెలవు గ్రాంట్ అయింది. తరవాత జీతం కట్ చేస్తారు బహుశా. వెంకటపతి పెళ్లిసందడిలో ఆ సంగతే ఆలోచించ లేదు. నిరుత్సాహపడలేదు.

అందరూ అనుకున్న దానికన్నా పెళ్లి బాగా జరిగింది. దగ్గరే ఉండి అన్నీ సమయానికి అందేలాచూసిన వెంకటపతికి కూడా దానిలో భాగం ఉంది, పెళ్లి సలక్షణంగా జరిగినందుకు.

"బావా, బాగా కష్టపడుతున్నావు. వెరీ మెనీ థాంక్స్" అన్నది మరదలు, పెళ్లిబట్టల్లో నవ్వుతూ.

"నువ్వు నా పెళ్లిలో కష్టపడలే?" అన్నాడు వెంకటపతి.

"నీ పెళ్లికని కష్టపడలేదు. మా అక్కయ్య పెళ్లికని. తెలుసా?" గడుసుగా నవ్వింది మరదలు.

పెళ్లికొడుకు చాలా కలుపుగోలు మనిషి. చాలా మంచి వాడు. పెళ్లిలోనే బాగా ఆప్తుడయిపోయాడు వెంకటపతికి. .

పెళ్లయి, శోభనం గదిలోకి ఇద్దరినీ పంపేటప్పుడు వెంకటపతి చిన్న తెల్లటి కవరు ఇచ్చాడు పెళ్లికొడుకుకి.

"ఏమి టిది?" అడిగింది మరదలు, భర్త చేతిలో కవరు వంక చూస్తూ.

"చిన్న బహుమతి. తెలుస్తుందిగా?" నవ్వాడు. కవరు చింపబోయాడు పెళ్లికొడుకు, కవరుమీద నీట్‌గా టైప్ చేయబడి ఉన్న 'స్వీట్ నైట్' అన్నమాట చదివి.

"అహా! ఇక్కడ కాదు. లోపల."

మర్నాడు ఉదయం పలకరించాడు పెళ్లికొడుకు.

"మా గవర్నమెంట్ ఆఫీసుల్లో నిన్న రాత్రి ఇచ్చిన లాంటి కవర్లు వాడరు కోట్లు ఖర్చు పెడుతున్నా. ప్రభుత్వం కవర్ల దగ్గర ఆదా చేస్తుంది. ఎక్కడిది ఆ కవరు?"

"ఓ స్నేహితుడి దగ్గర సంపాదించాను. ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు."

"మరీ అన్యాయం. నిన్న రాత్రి మీరిచ్చిన ఆ కాస్త బహుమతి సరిపోతుందా" అన్నాడు నవ్వుతూ.

"బహుమతా? ఏం ఇచ్చారు?" అన్నది పక్కనే ఉన్న వెంకటపతి భార్య.

"అబ్బే! ఏం లేదు. . . ఏం లేదు."

చెప్పడానికి ఇబ్బంది పడుతున్న ఆ కొత్త పెళ్లికొడుకుని గుచ్చి చూస్తూ అంది:

"ఫర్వాలేదు. చెప్పండి. మా ఇద్దరి మధ్య రహస్యాలంటూ ఏమీ లేవు. అవును కదండీ?" అన్నది భర్తని ఉద్దేశించి.

"అవును" అన్నాడు వెంకటపతి నవ్వే నవ్వు ఆపుకుంటూ.

"చెప్పమంటారా నిజంగానే?"

తల ఆడించాడు వెంకటపతి.

"ఆయ నిచ్చిన కవరులో పది పైసలకి దొరికే. . . అదే. . . పది పైసలకి దొరికే. . ."

"ఏమిటి పది పైసలకి దొరికే. . ."

"నిరోధ్ పాకెట్. రెండు నిరోధ్‌లు."

• •

అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం పెట్టి, వెళ్లి తన సీట్‌లో కూర్చున్నాడు వెంకటపతి.

"మీ అమ్మమ్మకి ఎలా ఉంది?" చుట్టూ చేరారు తోటి ఉద్యోగులు.

"చచ్చిపోయింది" అన్నాడు వెంకటపతి, కొంచెం దుఃఖం ధ్వనించేటట్లుగా.

"పాపం, ఎన్నేళ్లు ఆవిడికి?"

"ఎనభై ఆరు."

"బాధపడకు. అయినా, పెద్దల చావు పెళ్లితో సమానం అన్నారు."

"అవును, నిజంగా పెళ్లి లాగానే జరిగింది అంతా. కొడుకులు, కోడళ్లు, మనమలు, మనమరాళ్లు, మునిమనమలు, మునిమనమరాళ్లు— అంతా కలిసి రెండు వందల నలభై ఆరు మంది వచ్చారు."

"నిజంగా?"

గుండెలమీద చెయ్యి వేసుకున్నారు అంతా.

"అవును. అందరూ దగ్గర ఉండగానే ప్రాణం వదిలింది."

"ఎంత అదృష్టం!" అన్నాడు ఒకడు, తను కేంప్‌లో ఉండగా చచ్చిపోయిన తల్లిని తలుచుకుంటూ.

"ఏమయినా ఆస్తిలాంటిది వచ్చిందా?" అడిగాడు ఎప్పుడూ అందరి దగ్గరా అప్పులు చేసే ఒకడు.

"నాలు గెకరాలమాగాణి. అమ్మేశాము."

"నీ భాగం ఎంత వచ్చింది?"

"పంచుకోలేదు."

"ఏం?"

"పంచుకుంటే అందరికీ తలా ఏభై కంటె ఎక్కువ రాదు. అందుకని పంచుకోలేదు."

"మ రేం చేశారు?"

"మా అమ్మమ్మ పేరట ఒక గ్రంథాలయం ఏర్పాటు చేస్తున్నాము తెనాలిలో."

"మంచి పని చేస్తున్నారు."

మెచ్చుకున్నాడు ఒకడు.

టకటక బూట్లు చప్పుడు చేసుకుంటూ లోపలికి సి. టి. ఒ. రాగానే ఎవరి సీట్లలోకి వాళ్లు జారుకున్నారు. తను విష్ చేసినా, చూడనట్లుగా లోపలికి వెళ్లిపోయిన ఆఫీసర్‌ని చూసి, కోపం వచ్చి ఉండాలి, అయిదు రోజుల్లో తిరిగి రానందుకు— అనుకున్నాడు వెంకటపతి.

"అయ్యగారు పిలుస్తున్నారు." చెప్పాడు ప్యూన్ అయిదు నిమిషాల తరవాత.

లోపలికి వెళ్లాడు వెంకటపతి, కొంచెం భయంగానే.

"పిలిచారా?" అడిగాడు–

తను లోపలికి రావటం గమనించి కూడా, గమనించనట్లుగా ఏవో కాగితాలు చూసుకుంటున్న కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌ని.

"అవును."

కాగితాలు టేబిల్ మీదికి విసిరి కొట్టాడు.

"ఎన్నాళ్లు సెలవు పెట్టేంది?" అడిగాడు కోపంగా.

"అయిదు రోజులే గ్రాంట్ అయింది లీవు. ఈ లోపలే తిరిగి వద్దామనుకున్నాను కాని. . ."

"దేనికి సెలవు పెట్టేంది?" హుంకరించాడు.

"మా అమ్మమ్మకి సీరియస్‌గా ఉంది. అందుకని."

"స్టాప్ నాన్సెన్స్. పెళ్లికి కాదూ నువ్వు వెళ్లింది?".

"కాదు."

"స్టాప్ యువర్ కాక్ ఎండ్ బుల్ స్టోరీస్. అబద్ధమయిన కారణం చూపించి సెలవు సంపాదించావు." గర్జించాడు.

"లేదు. నిజంగా మా అమ్మమ్మ చచ్చిపోయింది" అన్నాడు వెంకటపతి దీనంగా.

"చాలా ఆక్సిడెంటల్‌గా నీ సంగతి బయటపడింది. నువ్వు విజయవాడ వెళ్లే ట్రెయిన్‌లో, నీ కంపార్ట్‌మెంట్‌లో నీ ఎదురుగా కూర్చుని ప్రయాణం చేశాడు మా అన్నయ్య. పొలాలు కొనాలని అదే రోజు విజయవాడ వెళ్లాడు. ఆయనతో అన్ని సంగతులు స్వయంగా మీ భార్యాభర్త లిద్దరూ చెప్పారట."

కళ్లప్పగించి అలాగే చూస్తూండిపోయాడు వెంకటపతి.

"క్వయిట్ ఏకో ఇన్సిడెన్స్. మాటల్లో నువ్వు ఎక్కడ పనిచేసేదీకూడా చెప్పావుట. నిన్న రాత్రి విజయవాడనుండి తిరిగి వచ్చి చెప్పాడు."

"ఆయామ్ సారీ సర్" అన్నాడు వెంకటపతి తల వంచుకుని.

"ని న్నెందుకు సస్పెండ్ చెయ్యకూడదు? యు ఆర్ బెయిన్డ్ లివ్ ఆన్ ఎ టోటల్లీ ఫాల్స్ గ్రౌండ్. అవునా?"

మాట్లాడలేదు వెంకటపతి. మౌనమే మందు.

"షేమ్‌ఫుల్. ప్లీజ్ గో ఎవే." నిప్పులు కక్కాడు సి. టి. ఒ.

ఎర్రబడిన మొహంతో బయటికి వచ్చిన వెంకటపతిని చూసి ఫైల్సు చాటున నవ్వుకుంటున్నారు అంతా. అప్పటికే వార్త చేరవేశాడు ప్యూన్, అందరికీ.

• • •

"ఈ కలయిక వల్లనే వాళ్లిద్దరి వివాహం, భరతుడు జన్మించడం జరిగింది. ఈ ఇద్దరి కలయిక కేవలం కాకతాళీ. . ."

ఆ రోజు రాత్రి పేపర్ చదువుకుంటున్న తండ్రిని అడిగాడు వెంకటపతి కొడుకు:

"నాన్నా! కాకతాళీయం అంటే ఏమిటి? ఇదివరకు చెప్పావుగాని సరిగా అర్థం కాలేదు."

పేపరు మడిచి, కొన్ని క్షణాలు ఆలోచించి అన్నాడు వెంకటపతి:

"కాకతాళీయం అంటే అనుకోకుండా, కేవలంవిధివశాత్తూ జరిగేది.ఉదాహరణకి, నువ్వు మీ స్కూల్లో మాస్టారితో జ్వరం వచ్చిందని చెప్పి స్కూలు మానేసి, సినిమాకి వెళ్లావు అనుకో. అదే సినిమాకి వచ్చి నీ పక్కన కూర్చుని సినిమా చూశాడనుకుందాం మాస్టారి తమ్ముడో, అన్నయ్యో, కొడుకో. నిన్ను సినిమాలో చూశాడని చెప్పేశాడనుకుందాం మాస్టారికి. మర్నాడు మాస్టారు నిన్ను బెంచీ ఎక్కిస్తారు. నిన్ను సినిమా హాల్లో చూసి, మాస్టారుకి చెప్పడం ఏమవుతుంది?"

"కాకతాళీయం?"

"అవును, ఇప్పుడు అర్థమయిందా?"

"అర్థమయింది."

తల ఊపాడు. వెంటనే మళ్లీ పాఠం చదవడం మొదలుపెట్టాడు.


". . . కాకతాళీయమేగదా? వారికి జన్మించిన భరతుడి పేరులొంచే మన దేశానికి భారతదేశం అని పేరు వచ్చినది."

• • •

ఎప్పుడయినా మీకు వెంకటపతి రైల్లో ఆఫీసుకి సెలవు పెట్టి ప్రయాణం చేస్తూ తారసపడితే, అతన్ని తేలికగా గుర్తించవచ్చు.

ఈ సంఘటన జరిగినప్పటినుం రైల్లో వెంకటపతిని ఏం చేస్తున్నారు ఎక్కడికి వెళుతున్నారు లాంటి ప్ర లడిగితే ఒకే ఒక సమాధానం చెపుతాడ

"ఏమో?"



రామేశ్వరాలయం ఫోటో—సి. శ్రీనివాస గాంధి